# టెక్ హబ్‌గా విశాఖి

(మొదటిపేజీ తరువాయి)

పెడుతోందని చెప్పారు. కాగ్నిజెంట్‌లో ఉన్నత స్థానంలో ఉన్న వారు తెలుగువారు కావడం మనకందరికీ గర్వకారణమని అన్నారు. కాగ్నిజెంట్‌కు 99 పైసలకే భూమి కేటాయించామని, ఇది గేమ్‌చేంజర్‌గా మారిందని పేర్కొన్నారు. గుజరాత్‌లో టాటా నానోకార్ల తయారీ ప్లాంటుకు ఎకరా 99 పైసలకే ఇచ్చారని, లోకేశ్ సూచన మేరకు తాము కూడా అదే ధరకు భూమి ఇచ్చామని వెల్లడించారు. కాగ్నిజెంట్ ఎనిమిది వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఒప్పందం చేసిందని చెప్పారు. ఇప్పుడు 25 వేల

శంకుస్థాపనలు చేశాం. ఇక్కడ కాస్ట్ ఆఫ్ లివింగ్ 20 శాతం తక్కువ. ఇతర నగరాల్లోలాగా ఇక్కడ ట్రాఫిక్ జామ్‌లు ఉండవు. భోగాపురంలో వచ్చే ఏడాది విమానాశ్రయం ప్రారంభిస్తున్నాం. మెట్రో రైలు కూడా వస్తుంది. రక్షణపరంగా చూసుకుంటే తూర్పు నౌకాదళం ఉంది. ఇప్పటికే 150 టెక్ కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. 2032 నాటికి 135



## మరో 8 కంపెనీలకు శంకుస్థాపన

విశాఖపట్నంలో మంత్రి లోకేశ్ శుక్రవారం కాగ్నిజెంట్‌తో పాటు మరో 8 ఐటీ కంపెనీలకు శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. మొత్తం ఈ కంపెనీలు రూ. 3,740 కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. 46,700 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి. ఆ సంస్థల వివరాలు.

### సత్వా ఇంటిగ్రేటెడ్ ఐటీ పార్కు

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూపు రుషికొండ హిల్ నంబరు 4పై సత్వా వాంటేజ్ క్యాంపస్‌ను నిర్మిస్తుంది. మొత్తం రూ.1,500 కోట్ల పెట్టుబడితో 30 ఎకరాల్లో నిర్మించనున్న క్యాంపస్ ద్వారా 25 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఈ క్యాంపస్‌లో గ్రేడ్-ఏ కార్యాలయాలు, ప్రీమియం నివాసాలు, ఇంటిగ్రేటెడ్ రిటైల్, హాస్పిటాలిటీ సౌకర్యాలు కల్పిస్తారు.